



నీటిని శుద్ధి చేసే మిషన్

విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు

- జిల్లాలో నీటి శుద్ధి పేరిట దోపిడీ
- విచ్చలవిడిగా వెలుస్తున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లు
- అధికారుల నిఘా కరువు
- కానరాని బీఐఎస్ ప్రమాణాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు శూన్యం

ఆదోని, జూలై 2: జిల్లాలో నీటిశుద్ధి పేరిట దోపిడీ జరుగుతోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న నీటిశుద్ధి కేంద్రాలు (ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్)పై అధికారుల నిఘా కరువైంది. దీంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సరఫరా చేసిందే శుద్ధి నీరు అన్నట్లుగా ఉంటుంది. వాటర్ ప్లాంట్‌ల యజమాన్యాలు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా మినరల్ వాటర్ పేరుతో మాయాజాలం చేస్తున్నారు. కొన్నిచోట్ల అపరిశుభ్రమైన నీరు వస్తోంది. ప్రజారోగ్యాన్ని దెబ్బతిసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడా కానరావడం లేదు. కర్నూలు నగరంతోపాటు ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో దాదాపు 2 వేలకు పైగానే వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ఒక్క ఆదోనిలోనే 120కి పైగా ప్లాంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో వేలకు పైగా ఉన్నా... అనుమతులు ఉన్నవి మాత్రం కేవలం సింగిల్ డిజిట్‌లోనే ఉన్నట్లు సమాచారం. అనుమతి లేని ప్లాంట్లు గల్లి గల్లికి ఒకటి, రెండు చొప్పున వెలుస్తూనే ఉన్నాయి. ఇవి అధికారుల కంటికి కానరావడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలకు తాగునీటి వినియోగం ఎక్కువగా ఉన్న కారణంగా ఇదే అదునుగా భావించి అందిన కాడికి దోచుకుంటున్నారు. అధికారులు తనిఖీలు చేపడితే ప్రజారోగ్యానికి రక్షణ కల్పించిన వారవుతారనే వాదనలు వినిపిస్తున్నాయి.

నిబంధనలకు నీళ్లు

నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్‌లలో ఎయిర్ కండిషనర్‌తో పాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయోలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, బీఐఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్ లెస్ స్టీల్‌తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతి మూడు నెలలకోసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్స్‌లు ఇస్తారు. అంతకుముందు ఉంటే కొనసాగిస్తారు. . ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు కూడా ప్రత్యేక అనుమతి తీసుకోవాలి. కానీ అధికారులు కార్యాలయాలకు సైతం ప్యూరిఫైడ్ పేరుతో టీటిని సప్లయ్ చేస్తున్న వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా అధికారులు తాగుతున్నారే తప్ప అసలు ఈ వాటర్ ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేశారు. తమ శాఖ అనుమతులు ఇవ్వకుండానే ఏ విధంగా నీటిని సరఫరా చేస్తున్నారనే కనీస పట్టింపు లేకుండా అధికారులు తమ విధులను కొనసాగిస్తున్నారు.

అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు

రంగులేని నీరు కాస్తంత తియ్యగా ఉంటే చాలుననే ఉద్దేశంతో శుద్ధనీరు తయారీ కేంద్రాన్ని నడిపించేస్తున్నారు. నిబంధనలు మేరకు నీటిని శుభ్రం చేయకుండానే అమ్మకాలు చేస్తున్నారు. బాటిల్ నీటిని కొన్న రెండు రోజుల్లోనే అందులో చిన్నచిన్న క్రిములు తయారవుతున్నాయి. ఈ నీరు తాగడం ద్వారా అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రస్తుతం కొందరికి కిడ్నీ సంబంధిత వ్యాధులకు కూడా వాటర్ ప్లాంట్లలోని నీరు కారణమని వైద్యులు చెబుతున్నారు. కలరా, టైఫాయిడ్, జాండిస్, చర్మ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారుల్లో కదలిక వచ్చి తనిఖీ చేస్తే ప్రజారోగ్యానికి రక్షణ ఉంటుంది.



అపరిశుభ్రంగా ఉన్న క్యాన్‌లలో నీరు నింపుతున్న దృశ్యం

శుద్ధ జలాన్ని తయారు చేయాల్సిన పద్ధతి

బోరులో నీటిని ట్యాంకులోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత శాండ్ ఫిల్టర్‌లో శుభ్రం చేయాలి. తర్వాత కార్బన్ ఫిల్టర్స్, మైక్రాన్ ఫిల్టర్స్‌లో శుభ్రం చేసి రివర్స్ అస్మాసిస్ చేయాలి. మినరల్స్‌ను జతచేసి ఓజోనైజేషన్ జరపాలి. అల్ట్రా వైయొలెట్ రేడియేషన్ ద్వారా శుద్ధిచేసి నమూనాలు తీయాలి. నమూనాలను మైక్రో బయోలజీ, కెమిస్ట్ ప్రయోగశాలలో పరీక్షించాలి. ఆ తర్వాత క్యాన్‌లలోకి, బాటిళ్లలోకి తీసుకోవాలి. ప్రమాణాలు పాటించని ప్లాంట్లపై ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషన్ యాక్ట్ 1954 ప్రకారం కేసులు నమోదు చేయాలి. మూడు నెలలకోసారి ప్లాంట్లను తనిఖీ చేసి గుర్తింపులేని వాటిని రద్దుచేసేలా జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు ప్రభుత్వం ఎప్పుడో బాధ్యతలు అప్పగించింది. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడా ఈ ప్రమాణాలను పరిశీలించిన దాఖలాలు లేవు.



అపరిశుభ్రంగా ఉన్న వాటర్ ప్లాంట్

ఫిర్యాదులు రాకుండా డీఎస్సీ నిర్వహించాలి

- పదో తరగతిలో ప్రతి విద్యార్థి పాసయ్యేలా ప్రణాళిక
- డ్రాపౌట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- కలెక్టర్ పి.రంజిత్ బాషా



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు (కలెక్టరేట్), జూలై 2: మెగా డీఎస్సీ నిర్వహణలో ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదని, ఫిర్యాదులు వస్తే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ, సమగ్ర శిక్ష అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 62 శాతం మాత్రమే పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సంవత్సరం ప్రతి విద్యార్థి పాసయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, బీసీ వెల్ఫేర్ స్కూల్స్‌లో ఉత్తీర్ణత శాతం బాగుందని, జిల్లా పరిషత్, మున్సిపల్ హై స్కూల్స్‌లో ఎందుకు తక్కువ ఉత్తీర్ణత వచ్చిందీ విశ్లేషించాలని అన్నారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు ఎక్కువగా 2645 ఖాళీలు నోటిఫై అయ్యాయని అన్నారు. విద్యార్థుల డ్రాపౌట్లు కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఇందు కోసం తగిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. కేజీబీవీ, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్‌లలో అడ్మిషన్ కావాలని మీకోసం, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా మంది దరఖాస్తులు చేస్తున్నారన్నారు. వీరందరికీ అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు కిట్లు అందాయా? అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అనువుగా వసతి గృహాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూయేల్, అసిస్టెంట్ డైరెక్టర్ పాల్ శామ్యూల్, సమగ్ర శిక్ష ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో శామ్యుయేల్


కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 2: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేసే స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్ఎస్‌ఏపీసీ శామ్యుయేల్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలోని సమావేశ భవనంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యుయేల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీల్లో ఉన్న విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. మెనూ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కేజీబీవీలో పని చేసే స్టాఫ్ సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీసీడీవో స్నేహలత మాట్లాడుతూ కేజీబీవీలో సౌకర్యాలు కల్పిస్తే మరి కొంత మంది పేద విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యమవుతున్న పంట రుణాలు

దిక్కుతోచని స్థితిలో రైతులు



కర్నూలు(అగ్రికల్చర్), జూలై 2: ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో 5 లక్షల మంది రైతులు పంటల సాగు కోసం వివిధ బ్యాంకుల ద్వారా ప్రభుత్వం పంట రుణాలను అందించే కార్యక్రమం చేపడుతోంది. అయితే వివిధ కారణాల వల్ల ఈసారి పంట రుణాల మంజూరు ఆలస్యం అవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. కొత్త ప్రభుత్వం ఏర్పా టు కావడంతో పాటు ఎక్కువ మొత్తంలో పంట రుణాలను అందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులకు సంబంధించి పాలకమండళ్లు రద్దయిపోయాయి. మళ్లీ కొత్త పాలక వర్గాలను నియమించాకనే పంట రుణాలపై నిర్ణయం వెలువడే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ జూన్ నెల నుంచే ప్రారంభమైంది. ఈపాటికి చాలా బ్యాంకుల్లో పంట రుణాల మంజూరు చురుగ్గా కొనసాగాల్సి ఉన్నా ప్రస్తుతం ప్రధాన బ్యాంకుల్లో ఏ ఒక్క బ్యాంకు ద్వారా రుణాలు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంవత్సరం పంట రుణాల మంజూరు సంబంధించి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో వివిధ బ్యాంకుల అధికారులు నాలుగు నెలల క్రితమే సమావేశమై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ జాబితాను ఖరారు చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్ కమిటీ ఆమోదానికి పంపారు. అక్కడి నుంచి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ జాబితా వివిధ మార్పుల తర్వాత ఎన్నికలకు ముందే జిల్లా కేంద్రానికి చేరింది. అయితే ఎన్నికల కోడ్ కారణంగా ఈ జాబితాపై నిర్ణయం తీసుకోవడం ఆలస్యమైంది. ఇప్పటికైనా త్వరితగతిన కలెక్టర్ బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



డీఎస్సీ నోటిఫికేషన్‌కు పచ్చజెండా



- ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల
- 4 నుంచి 17 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 25న హాల్ టికెట్ల డౌన్‌లోడ్
- ఆగస్టు 5 నుంచి 20వ తేదీ వరకు టెట్ పరీక్షలు
- 30న తుది ఫలితాలు విడుదల

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌కు పచ్చజెండా ఊపింది. ఎన్డీయే కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డీఎస్సీ ఫైల్‌పై మొదటి సంతకం చేయడంతోపాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నోటిఫికేషన్ షెడ్యూల్ జారీ చేశారు. దీంతో నిరుద్యోగ ఉపాధ్యాయుల్లో ఆశలు చిగురించాయి. టెట్ షెడ్యూల్ విడుదల కావడంతో నిరుద్యోగుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. రాష్ట్రంలోనే ఏ జిల్లాలో లేని విధంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2645 పోస్టులు ఖాళీలు ఉన్నాయి. వచ్చే జనవరిలో జిల్లాలో పదవీ విరమణ పొందిన ఖాళీలను కలుపుకుని ఈ డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,645 పోస్టులు ఖాళీలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2645 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలకు డీఎస్సీ నోటిఫికేసన్ ఇవ్వనుంది. ఇందులో ఎస్‌జీటీ పోస్టులు 1731 వరకు ఖాళీలు ఉన్నాయి. మిగతా స్కూల్ అసిస్టెంట్ ఫస్ట్ లాంగ్వేజ్, సెకండ్ లాంగ్వేజ్, ఎస్ఏ ఇంగ్లీషు, ఎస్ఏ గణితం, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, ఎస్ఏ బయోలాజికల్ సైన్స్, ఎస్ఏ సోషల్ స్టడీస్, ఎస్ఏ పీఈటీ పోస్టుల ఖాళీలు ఉన్నాయి.

టెట్ ప్రక్రియ ప్రారంభం

జూలై 3 నుంచి 16వ తేదీ వరకు టెట్ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ఇచ్చారు. ఈ నెల 4వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. జూలై 17వ తేదీ నుంచి టెట్ దరఖాస్తు చేసుకున్న వారికి మాక్ టెస్టును ఆన్‌లైన్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతారు. జూలై 25వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఆగస్టు 5 నుంచి 20వ తేదీ వరకు టెట్ పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-1ఏ, 1బీ, పేపర్-2ఏ అండ్ 2బీ ప్రశ్నపత్రం ఉంటుంది. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష నిర్వహిస్తారు. 25వ తేదీ ఫైనల్ కీ వెలువడుతుంది. ఆగస్టు 30వ తేదీన తుది ఫలితాలు విడుదలవుతాయి. వీలైనంత త్వరగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబరు నాటికి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.



నంద్యాల కలెక్టర్‌గా బి.రాజకుమారి

గుంటూరు జేసీగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి బదిలీ



నంద్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నంద్యాల కలెక్టర్‌గా బి. రాజకుమారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టరుగా బాధ్యతలు నిర్వహిస్తున్న 2016 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాజకుమారిని, రాష్ట్ర ప్రభుత్వం కలెక్టరుగా పదోన్నతి కల్పిస్తూ నంద్యాలకు బదిలీ చేసింది. రాజకుమారి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం కొల్లివలస గ్రామం. 2007లో గ్రూప్ - 1 అధికారిగా ఎంపికయ్యారు. మొదట విజయనగరం సహకార రిజిస్ట్రార్‌గా ఎంపికైన ఆమె, మరో ప్రయత్నంలో 2009 గ్రూప్ - 1లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత విజయనగరం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. 2013లో సింహాచలం దేవస్థానం భూ సేకరణ స్పెషల్ కలెక్టరుగా విధులు నిర్వహించారు. 2014లో విజయనగరం జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. 2017లో తూర్పు గోదావరి జిల్లా డ్వామా పీడీగా, 2019లో కాకినాడ ఆర్డీవోగా కొన్నాళ్లు పని చేశారు. ఆ తర్వాత అక్కడే జాయింట్ కలెక్టర్ (వెల్ఫేర్)గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత తూర్పు గోదావరిలో సచివాలయ జేసీగా, 2021లో గుంటూరు వార్డు, సెక్రటరియేట్ జాయింట్ కలెక్టరుగా బాధ్యతలు చేపట్టారు. 2022లో జిల్లాల విభజన తర్వాత నుంచి ఇప్పటి వరకు గుంటూరు జాయింట్ కలెక్టరుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం కలెక్టరుగా నంద్యాల రానున్నారు. ఇక ప్రస్తుతం నంద్యాల కలెక్టరుగా పని చేస్తున్న శ్రీనివాసులును ప్రభుత్వం బదిలీ చేసింది. అయితే ఆయనకు ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారనే విషయంపై స్పష్టత లేదు.

టీచ్ టూల్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 2: పెద్దపాడు ఆదర్శ పాఠశాలల్లో రెండో రోజైన మంగళవారం ఉపాధ్యాయులకు టీచ్ టూల్స్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఏపీ సమగ్ర శిక్ష ఎస్‌పీఅండ్‌ఆర్‌జే సంయుక్తంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం పదో తేదీ వరకు జరుగుతుందని ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు టీచ్ ప్రైమరీ, టీచ్ సెకండరీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష అసిస్టెంట్ ఏఎంవో షేక్ రఫీ, రాష్ట్ర పరిశీలకులు శారదాదేవి, ప్రవీణ్ కుమార్, మహబూబ్ బాషా, బాలతిమ్మారెడ్డి, వెంకట్రాముడు, సుజాత, రమేష్ ట్రైనర్లుగా వ్యవహరిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్ రఫీ తెలిపారు.

కేవీఆర్‌కు స్టార్ కళాశాల హోదా

కర్నూలు(అర్బన్), జూలై 2: కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు స్టార్ కళాశాల హోదా వరించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. వీవీఎస్ కుమార్ తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ(డీబీటీ)గవర్న మెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ స్టార్ కాలేజీగా ఎంపిక చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా బాటనీ, జువాలజీ, ఫిజిక్స్ . కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ, బయో టెక్నాలజీ విభాగాలకు కావలసిన కొత్త పరికరాల కొనుగోలు చేసే వీలు ఏర్పడింది. నూతనంగా వర్క్‌షాపు, సెమినార్లు, ఫీల్డ్ విజిట్స్ నిర్వహించడానికి వీలు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు డీబీటీ వరుసగా 3 సంవత్సరాలు తగిన నిధులు మంజూరు చేస్తారని, ఈ హోదాకు డా. మైకెల్ డేవిడ్, లెక్చరర్ బాటనీ, కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని తెలిపారు.

భక్తునికి బంగారు ఉంగరం అప్పగింత



భక్తునికి బంగారు ఉంగరం అప్పగిస్తున్న శశిధర్‌రెడ్డి

మహానంది, జూలై 2: దైవదర్శనం కోసం వచ్చి మహానంది క్షేత్రంలోని కోనేరులో భక్తుడు జారవిడుచుకొన్న బంగారు ఉంగరాన్ని వెతికించి అప్పగించారు. ఈ సంఘటన మంగళవారం మహానందిలో జరిగింది. కరీంనగర్‌కు చెందిన శ్రీకాంత్ అనే భక్తుడు కుటుంబ సమేతంగా స్వామి దర్శనం కోసం వచ్చారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరులో పుణ్యస్నానాలు చేస్తుండగా ఉంగరం పొరపాటున కోనేరులో పడిపోయింది. ఈ విషయాన్ని భక్తుడు అక్కడ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు బాలుడు దృష్టికి తీసికెళ్లాడు. అతను స్థానిక చెంచులతో కోనేరులో వెతికించి, ఉంగరాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి చేతుల మీదుగా భక్తుడు శ్రీకాంత్‌కు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో ఎంఈవోకు గాయాలు

పాణ్యం, జూలై 2 : మండలంలోని తమ్మరాజుపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహానంది ఎంఈఓ రామసుబ్బయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆయన బంధువు మాధవికి కూడా తీవ్ర గాయాలైనట్లు పాణ్యం పోలీసులు తెలిపారు. మంగళవారం కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రిలో తన మనవడిని చూసి నంద్యాలకు కారులో వెళ్తుండగా టైరు పంక్చర్ అయి బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడిన ఎంఈఓను శాంతిరాం ఆసుపత్రికి తరలించగా మాధవిని హైదరాబాదు అపోలో ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జూపాడుబంగ్లా, జూలై 2: మండలంలోని మండ్లెం- నందికొట్కూరు మధ్య జాతీయ రహదారిపై సోమవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామానికి చెందిన వీరశేఖర్, తాటిపాడు గ్రామానికి చెందిన బోయశివ అనే ఇరువురు ఆటోలో తాటిపాడుకు వస్తుండగా ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలో ఉన్న వీరశేఖర్(31)కు తీవ్రగాయాలయ్యాయి. ఆయనను నందికొట్కూరు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్ బోయశివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

వ్యవసాయ సలహా మండళ్లు రద్దు

కర్నూలు(అగ్రికల్చర్), జూలై 2: గత వైసీపీ ప్రభుత్వంలో రైతుభరోసా కేంద్రాల పరిధిలో వ్యవసాయ సలహా మండళ్లను ఏర్పాటు చేసింది. అయితే.. గత ఐదేళ్లలో రైతుల నుంచి కుప్పలు తెప్పలుగా వ్యవసాయ సలహా మండళ్ల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి ఎవరూ దృష్టి పెట్టలేదు. దీంతో ఈ వ్యవసాయ సలహా మండళ్లు అలంకారప్రాయంగా మారిపోయాయి. గ్రామ స్థాయి నుంచి మండలం, అదే విధంగా జిల్లా స్థాయిలో సలహా మండళ్లను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సలహా మండళ్ల ద్వారా వైసీపీ నాయకులకు పదవులను కట్టబెట్టడం తప్పితే.. వారి ద్వారా రైతులకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు. టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే ఈ వ్యవసాయ సలహా మండళ్లను రద్దు చేసింది. ఈ నిర్ణయంపట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు, అదే విధంగా ప్రకృతి వైపరీత్యాల వంటి సమస్యలను వ్యవసాయ సలహా మండళ్ల పరిష్కరించేందుకు చర్యలు తీసుకోలేదని రైతులు మండిపడుతున్నారు.

మూడు ఏజెన్సీలకు మెమో

కర్నూలు(హాస్పిటల్), జూలై 2: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ ఏజెన్సీలను ఆసుపత్రి సూపరింటెండెంట్ మెమోలు జారీ చేశారు. గత నెల 29వ తేదీ రాష్ట్ర పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖలో భాగంగా శానిటేషన్ సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ ఏజెన్సీల పనితీరు సరిగా లేదంటూ మండిపడ్డ విషయం తెలిసిందే. దీంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ మూడు ఏజెన్సీలకు మెమోలు జారీ చేసి వివరణ కోరారు. ఏజెన్సీ నిర్వాహకులు తాము ఎంవోయూ ప్రకారం పనులు చేస్తున్నామని వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఎంసీహెచ్ భవనంలో పారిశుధ్యం సరిగా లేదని, ఆహారాన్ని తిని రోగులు, వారి సహాయకులు చిన్న పిల్లల విభాగంలో పడవేస్తున్నారని, డస్ట్‌బిన్‌లు ఎక్కడ లేవని మంత్రి మండిపడ్డారు. అలాగే మంత్రి ఆసుపత్రిలో పర్యటిస్తుండగా.. ఐదారుసార్లు విద్యుత్ అంతరాయం జరిగింది. పవర్‌హౌస్ ప్యానల్‌లో ఎలుక చనిపోవడం వల్ల కరెంటు సమస్య తలెత్తిందని మంత్రికి ఎలక్ట్రికల్ సిబ్బంది సమాధానం చెప్పారు. ఎలుకలు విచ్చలవిడిగా తిరుగుతున్నా పెస్ట్ కంట్రోల్ ఏజెన్సీ పనితీరు అధ్వానంగా ఉందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రిలో సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహణ సరిగ్గా లేదని, సెల్‌ఫోన్లు బైకులు చోరీకి గురవుతున్నాయని, ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు ఏజెన్సీల వివరణ అనంతరం అధికారులు ఏం చేస్తారో వేచి చూడాలి.

టెక్నికల్ అసిస్టెంట్‌పై కేసు నమోదు

అవుకు, జూలై 2: అవుకు పట్టణం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జయశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌బాబు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జయశేఖర్‌రెడ్డి ఆరు నెలల నుంచి విధులకు హాజరు కాకుండా మధ్యాహ్నం 1-30 గంటలకు మద్యం సేవించి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి తనకు జీతం ఇవ్వలేదని ఎంపీడీవో మల్‌రెడ్డి ఇతర ఉద్యోగులతో గొడవకు దిగాడన్నారు. విధులకు ఆటంకం కలిగించి బెదిరించినట్లు ఎంపీడీవో ఫిర్యాదు చేయటంతో జయశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డైట్ పర్యవేక్షణ అధికారిగా డా. హేమనళిని



రోగుల భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో హేమనళిని

కర్నూలు(హాస్పిటల్), జూలై 2: కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఆహారాన్ని అందించే డైట్ పర్యవేక్షణ బాధ్యతలను ఆసుపత్రి డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా. హేమనళినికి అప్పగిస్తూ సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. డైట్‌ను సక్రమంగా అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ మూడు పూటలా డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో పర్యవేక్షిస్తారని, వారంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సమీక్ష నిర్వహిస్తారన్నారు.

ఓర్వకల్లు పొదుపు ఉద్యమం ఘనత చంద్రబాబుదే

- ఎమ్మెల్యే గౌరు చరిత
- ఘనంగా సన్మానించిన పొదుపు మహిళలు
- 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా రజతోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా



ఎమ్మెల్యే గౌరు చరితను గజమాలతో సన్మానిస్తున్న పొదుపు మహిళలు

ఓర్వకల్లు, జూలై 2: ఓర్వకల్లు పొదుపు ఉద్యమానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. మంగళవారం మండల ఐక్యసంఘం గౌరవ సలహాదారాలు విజయభారతి ఆధ్వర్యంలో పొదుపు సంఘాలు ప్రారంభించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు బాలభారతి పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ హాజరయ్యారు. వీరికి విజయభారతి ఆధ్వర్యంలో పొదుపు మహిళలు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పొదుపులక్ష్మి మండల ఐక్యసంఘం గౌరవసలహాదారు విజయభారతి మాట్లాడుతూ అప్పటి చంద్రబాబు ముఖ్యమంత్రి హయాంలో 1995లో డ్వాక్రా సంఘాలను ఏర్పాటయ్యాయని అన్నారు. మండలంలో 1279 సంఘాలు, 12,008 మంది పొదుపు సభ్యులతో మండల ఐక్య సంఘం రూ.35 కోట్లు టర్నోవర్ ఉందన్నారు. అనంతరం కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ 30 సంవత్సరాల్లో ఓర్వకల్లు పొదుపు ఉద్యమం దేశదేశాలకు కూడా ఒక మోడల్‌గా నిలిచిందని అన్నారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ పొదుపు మహిళలు దినాదినాభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. 1995లో డ్వాక్రా సంఘాలలో పొదుపు ఉద్యమాన్ని సీఎం చంద్రబాబు మొదలు పెట్టారని, ఓర్వకల్లు మండలంలో ఇది దినదినాభివృద్ధి చెందిందని అన్నారు. టీడీపీ నంద్యాల అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితను, నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లను పొదుపు మహిళలు గజమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సలీంబాషా, ఎంపీడీవో మల్లేశ్వరి, తహసీల్దార్ నటరాజ్, సర్పంచులు చంద్రగోవర్ధనమ్మ, వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ షమీనాబీ, నంద్యాల టీడీపీ పార్లమెంటు అధ్యక్షురాలు పార్వతమ్మ, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు రాము, నాయకులు విశ్వేశ్వరరెడ్డి, సుధాకర్ రెడ్డి, సుధాకర్‌రావు, లక్ష్మీకాంతరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, తిప్పాయపల్లె సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వద్దే మా పట్టాలు

- స్థలం చూపించి న్యాయం చేయండి
- తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన మహిళలు

ఆదోని రూరల్, జూలై 2 : మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వద్దే తమ ఇంటి పట్టాలు ఉన్నాయని, ఇవ్వకుండా వేధిస్తున్నాడంటూ ఆదోని పట్టణానికి చెందిన మహిళలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద ఉన్న ప్రభుత్వ స్థలానికి ఇంటి పట్టా కోసం రూ.2,100 డీడీ కట్టామని, అయితే కొందరికి పట్టాలు ఇచ్చి స్థలం చూపించలేదని అన్నారు. మరికొంత మందికి పట్టాలు కూడా ఇవ్వలేదని దాదాపు 50 మంది మహిళలు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల కోసం సాయిప్రసాద్‌రెడ్డి ఇంటి వద్దకెళ్తే సాయన్న లేడంటూ అక్కడున్న వారు చెబుతున్నారని వాపోయారు. సాయిప్రసాద్‌రెడ్డి ఇంటి చుట్టూ తిరగలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ హసినా సుల్తానాకు వినతి పత్రం అందజేశారు.

కర్నూలు ఎయిర్‌పోర్టు అభివృద్ధికి సహకరించండి

మంత్రి రామ్మోహన్‌నాయుడును కోరిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మంత్రిని సన్మానించిన ఎంపీ

కర్నూలు(అర్బన్), జూలై 2: కర్నూలు విమానాశ్రయాభివృద్ధికి సహకరించి విజయవాడ, తిరుపతి నగరాలకు విమాన సర్వీసులు అందించాలని ఎంపీ. బస్తిపాటి నాగరాజు కోరారు. మంగళవారం డిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును కలిసి వినతి పత్రం ద్వారా కోరారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలి: ఎస్పీ



వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

నంద్యాల క్రైం, జూలై 2 : నంద్యాల జిల్లాలో వివిధ ప్రజా సేవలకు వినియోగించే పోలీసు వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలని ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఇచ్చిన పోలీస్ వాహనాల (బ్లూ కోర్ట్స్)ను ఎస్పీ పరిశీలించారు. అనంతరం వాహనాల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, కండీషన్‌లో ఉంచుకోవాలని పేర్కొన్నారు. వాహనాలకు పెయింటింగ్, పోలీస్ స్టిక్కర్లు, అత్యవసర హారన్ తదితరాలను సక్రమంగా అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, జిల్లా మోటార్ వెహికల్ విభాగ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, నంద్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్లు నరసింహులు, చలపతి, మంజునాథ్, సురేష్, సూర్యమౌళి, బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

నంద్యాల టౌన్, జూలై 2 : వ్యవసాయ శాఖ సిబ్బంది, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి వై. మురళీకృష్ణ అన్నారు. మంగళవారం నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో నంద్యాల, మహానంది, బండిఆత్మకూరు మండలంలోని పనిచేస్తున్న వీఏఏ, వీహెచ్ఏ, ఎంపీఈవో, ఏఈవోలకు 2024 ఖరీఫ్ ప్రణాళిక, కార్యాచరణ ఏడీఏ డి. రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వై .మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పనిచేసే వ్యవసాయ సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతను రైతులకు తెలియజేయాలని అన్నారు. ఏడీఏ రాజశేఖర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని మండలాల్లో జూన్ నెల సగటు వర్షపాతం 77.77 మిల్లీ మీటర్లు కాగా 214.28 మిల్లీమీటర్లు పడిందని అన్నారు. వర్షపాతం ఆశాజనకంగా ఉండటంతో రైతులు వ్యవసాయ పనుల్లో ఉన్నారని వారికి గ్రామ స్థాయిలో అందరూ అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, మహానంది, బండిఆత్మకూరు మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, వీఏఏ, వీహెచ్ఏ, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

పాములపాడు, జూలై 2: పాములపాడు బస్టాండు సమీపంలో టిప్పరు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. మంగళవారం ఎర్రగూడూరు గ్రామానికి చెందిన భిక్షపతి, సుజాత దంపతులు చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుంటారు. వీరు వ్యాపారం ముగించుకొని పాములపాడు నుండి స్వగ్రామం వెళుతుండగా చెలిమిళ్ళ రస్తా మలుపు వద్ద బైక్, టిప్పర్ ఢీ కొనడంతో సుజాత తలకు తీవ్ర గాయాలు అవడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం 108లో కర్నూలుకు తరలించారు.

మద్దూరులో హత్య

పాణ్యం, జూలై 2 : మండలంలోని మద్దూరులో మంగళవారం దూదెకుల దస్తగిరి (51)పై అదే గ్రామానికి చెందిన వడ్డె రామాంజనేయులుతోపాటు మరి కొందరు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు పాణ్యం సీఐ నల్లప్ప తెలిపారు. పాత గొడవలే హత్యకు దారితీసినట్లు వెల్లడించారు. మూడు నెలల క్రితం ఇరువురి మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జూపాడుబంగ్లా, జూలై 2: మండలంలోని మండ్లెం- నందికొట్కూరు మధ్యలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామానికి చెందిన వీరశేఖర్, తాటిపాడు గ్రామానికి చెందిన బోయశివ అనే ఇరువురు ఆటోలో తాటిపాడుకు వస్తుండగా ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలో ఉన్న వీరశేఖర్(31) తీవ్రగాయాలయ్యాయి. ఆయనను నందికొట్కూరు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో..

కోడుమూరు, జూలై 2: స్థానిక సీతారాముల దేవాలయం దగ్గర మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. క్రిష్ణగిరి మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్‌పై అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును క్రాస్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎర్రగుడి గ్రామానికి చెందిన తిమ్మరాజు (17) బస్సు కింద పడ్డాడు. పోలీసులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బైక్‌పై ఉన్న అదే గ్రామానికి చెందిన మరో యువకుడు రంగస్వామికి సురక్షితంగా బయటపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు.

ఉపాధ్యాయుడి మృతి

కొత్తపల్లి, జూలై 2: ఆత్మకూరు పట్టణంలోని తోటగేరికి చెందిన తోట నాగలక్ష్మయ్య (58) అనే ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందాడు. నాగలక్ష్మయ్య కొత్తపల్లి మండలం కొత్తమాడుగుల ఎంపీయూపీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం పాఠశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉన్న ఫలంగా ఛాతిలో నొప్పి రావడంతో తరగతి గదిలోనే కుప్పకూలిపోయాడు. మరో ఉపాధ్యాయుడు గ్రామస్థుల సహకారంతో ఆత్మకూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే నాగలక్ష్మయ్య మరణించాడని వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు 98-డీఎస్సీలో గత ఏడాది విధుల్లో చేరారు. విషయం తెలుసుకున్న కొత్తపల్లి ఎంఈవో శ్రీరాములు ఆత్మకూరు రిటైర్డు ఎంఈవో జానకిరాముడుతోపాటు సహచర ఉపాధ్యాయులు సంతాపం తెలియజేశారు. మృతునికి భార్య శ్రీదేవి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బాలుడి మృతిపై డీసీహెచ్ విచారణ

మృతి చెందిన శిశువు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 2: ఎమ్మిగనూరు పట్టణంలో గత వారం క్రితం ముగతి గ్రామానికి చెందిన ఖాదర్‌బాషా భార్య అక్తర్‌బేగం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి చేరి మగ శిశువు జన్మనిచ్చింది. నవజాత శిశువు వారం రోజుల తరువాత అనారోగ్యంతో మృతి చెందగా, పసికందు తల్లితండ్రులు స్థానిక సూపరింటెండెంట్ నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందినట్లు డీసీహెచ్‌కు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు డీసీహెచ్ మాధవి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని శిశువు మృతిపై విచారణ చేపట్టారు. అలాగే గర్భిణులను, రోగులను, ఆసుపత్రి సూపరింటెండెంట్ మైత్రి, వైద్యులను ఇతర సిబ్బందిని విచారించారు. ఈ సందర్భంగా డీసీహెచ్ మాధవి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి, అధికారులకు అందచేస్తామని తెలిపారు.

ఎనిమిది మందిపై హత్యాయత్నం కేసు నమోదు

గడివేముల, జూలై 2: మండలంలోని వండుట్ల గ్రామానికి చెందిన ఎనిమిది మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య తెలిపారు. వండుట్ల గ్రామానికి చెందిన రవింద్రారెడ్డి, వెంకటరమణ, సురేష్‌లు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన గణేష్‌రెడ్డి, రామగోవిందు, మరో ఆరుగురు రవింద్రారెడ్డిపై హత్యాయత్నం చేశారన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

సుమారు రూ.6 లక్షల ఆస్తి నష్టం



గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైన ఇల్లు

వెల్దుర్తి, జూలై, 02: మండలంలో పుల్లగుమ్మి గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన మంగళవారం మండలంలో జరిగింది. గ్రామానికి చెందిన సామన్న, అయన భార్య, కుమారుడు ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు. గ్యాస్ సిలిండర్ పేలి మట్టి ఇంటి పైకప్పు ఎగిరిపోయి మంటలు ఎగసిపడడంతో చుట్టూపక్కల వాళ్లు కుటుంబసభ్యులకు సమాచారం చేరవేశారు. అప్పటికే ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలు, బీరువా, బట్టలు, ఇంట్లో సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. నగదు రూ.లక్ష, బీరువాలో దాచిన 5 తులాల బంగారు అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.6లక్షలు ఆస్తినష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు. డోన్ నుంచి ఫైర్ ఫైరింజన్‌తో సిబ్బంది వచ్చి మంటలు పక్క ఇళ్లకు వ్యాపించకుండా నియంత్రించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని టీడీపీ నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి భరోసా యిచ్చారు. ఈ సంఘటన స్థలాన్ని వీఆర్‌వో ఎల్లకృష్ణ, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది సందర్శించి వివరాలు సేకరించారు.

కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

కలెక్టర్‌ను కలిసిన పెద్దాసుపత్రి సూపరింటెండెంట్




కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సూపరింటెండెంట్ సి.ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ పి.చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్), జూలై 2: కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ పి.రంజిత్‌బాషాను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విషయాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ, ఏఆర్‌ఎంవో వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ శివబాల పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన హార్ట్ ఫౌండేషన్ సభ్యులు: కలెక్టర్ పి. రంజిత్‌బాషాను మంగళవారం సాయంత్రం కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి డా.పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సొసైటీ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో హార్ట్ ఫౌండేషన్ సభ్యులు డా. భవానీ ప్రసాద్, చంద్రశేఖర్ కల్కూర, సభ్యులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని బర్తరఫ్ చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ప్రతినిధులు

కర్నూలు(రాజ్‌విహార్ సర్కిల్), జూలై 2: హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పార్లమెంటు సభ్యుడిగా అనర్హుడిగా ప్రకటిస్తూ బర్తరఫ్ చేయాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ డిమాండు చేశారు. మంగళవారం రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల సభలో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా, వారిని కించపరిచేలా రాహుల్ గాంధీ ఆయన మాట్లాడటం సిగ్గుచేటన్నారు. హిందువులను హింసావాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మంపై ఏ మాత్రం అవ గాహన లేని రాహుల్‌గాంధీ ఇటువంటి దిగుజారుడు వ్యాఖ్యలు చేయటమని తగదన్నారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ నాయకులు నీలి నరసింహ, గోవిందరాజులు, ఈపూరి నాగరాజు పాల్గొన్నారు.

హిందువులను కించపరచడం తగదు

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 2: హిందువులను హింసాత్మకంగా అభివర్ణిస్తూ పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు తగవని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మీడియా ప్యానలిస్టు డాక్టర్ వినూషారెడ్డి అన్నారు. మంగళవారం నరసింహారెడ్డి నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ హిందువులకు వ్యతిరేకంగా మత ప్రాతిపదికన ప్రజలను రెచ్చగొట్టేందుకు రాహుల్‌గాంధీ ప్రయత్నిస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు రాఘవేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి పీటీ సాయి ప్రదీప్, మురళీనాయుడు, లోకేశ్వరయ్య పాల్గొన్నారు.

నగరంలో హైపోక్లోరైడ్ పిచికారి

కర్నూలు(న్యూసిటీ), జూలై 2: నగరంలో సోడియం హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి చేస్తున్నట్లు కమిషనర్ ఎ.భార్గవతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో శానిటేషన్ డివిజన్ నుంచి పిచికారి ప్రారంభించామని, రెండు వారాల్లోపు నగరంలోని 16 డివిజన్లలో పిచికారి ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ప్రతి రోజూ 5 వేల లీటర్లకు పైగా సోడియం హైపోక్లోరైడ్ రసాయం అవసరం అవుతుందన్నారు. వాటిని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేసీ కెనాల్‌లో పిచికారికి ఆరు ట్రాక్టర్లు వినియోగిస్తున్నామన్నారు. నగరంలోని కేసీ కెనాల్ అంతా రెండు రోజుల్లో పూర్తి అవుతుందన్నారు.

పెన్షన్ రివిజన్ చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

కర్నూలు(న్యూసిటీ), జూలై 2: బీఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు 1.1.2017 నుంచి పెన్షన్ రివిజన్ 15 శాతం ఫిట్‌మెంట్ వేతన సవరణతో సంబంధం లేకుండా చేయాలని బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. యాకోబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాయింట్ ఫోరం ఆఫ్ బీఎస్ఎన్ఎల్ అండ్ ఎంటీఎన్ఎల్ అసోసియేషన్ల పిలుపు మేరకు పెన్షన్ రివిజన్ చేయాలని కోరుతూ మంగళవారం ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా శాఖ అధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యాకోబు మాట్లాడుతూ ఏడేళ్ల తరువాత కూడా పెన్షన్ రివిజన్‌లో కేంద్ర ప్రభుత్వం వైఖరి మొండిగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామలింగం, కార్యదర్శి ఎల్.విజయభాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.మహేశ్వరరావు, కోశాధికారి ఖాజా మోదీన్ పాల్గొన్నారు.

రేపు విద్యా సంస్థల బంద్

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 2: స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం నీట్, యూజీసీ, నెట్ పరీక్ష పేపర్ల లీక్‌ను నిరసిస్తూ ఈ నెల 4న చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి అబ్దుల్లా, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 12 కేసులు నమోదు

కర్నూలు, జూలై 2: నగరంలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి 12 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. నుంకేసుల రోడ్డులోని సంజీవిని హాస్పిటల్ దగ్గర ట్రాఫిక్ సీఐ గౌతమి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 ద్విచక్ర వాహనదారులు, ఒక కారు డ్రైవర్‌పై కేసులు నమోదు చేశారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామని సీఐ గౌతమి తెలిపారు.

రేషన్.. పరేషాన్..!

- సరిహద్దులు దాటుతున్న పేదల బియ్యం
- రైస్ మిల్లుల్లో రీసైక్లింగ్
- అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలింపు
- కొన్ని ప్రదేశాల్లో అక్రమ నిల్వలు

కర్నూలు(కలెక్టరేట్), జూలై 2: పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యాన్ని ఇంటి దగ్గరికి సరఫరా చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం చెప్పింది. నిజానికి ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని చాలా మంది తీసుకోవడం లేదు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎండీయు వాహనాల్లోనే అక్రమంగా బియ్యం తరలిపోతోంది. కొన్ని చోట్ల గోదాములలో రేషన్ మాయమవుతోంది. రకరకాల మార్గాల్లో బియ్యాన్ని బ్లాక్‌మార్కెట్‌కు తరలించి దళారులు రూ. కోట్లు సొమ్ము చేసుకుంటోంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద పేదల కడుపు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. వేలాది టన్నుల బియ్యాన్ని ఏకంగా గోదాముల నుంచి తరలిపోతున్న ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పేరుతో ఎంఈయు ప్రవేశ పెట్టింది. ఎండీయు వాహనాలను కార్యకర్తలు, మద్దతుదారులకు కట్టబెట్టి రూ.కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఈ విధానం అస్తవ్యస్తంగా తయారైంది. జిల్లాలో రేషన్ నేటి నుంచి ఇవ్వనున్నారు. జిల్లాలో 409 ఎండీయూ వాహనాలు 6,76,000 రేషన్ కార్డులు, 5,85,000 లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలో రేషన్ మాఫియా పేట్రేగిపోతోంది. పేదల బియ్యం అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రతి నెలా వందలాది టన్నుల బియ్యం పక్క రాష్ట్రాలకు తరలివెళుతుంది. ఇంటింటికి రేషన్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ జరుగుతోంది. గత ఐదు సంవత్సరాలలో ప్రతి నెలా బియ్యం సరిగా రేషన్ కార్డుదారులకు అందడం లేదు. వైసీపీ ప్రభుత్వం ఎండీయూ వాహనదాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఎంపీడీయూ వాహనాలు చాలా గ్రామాలో, పట్టణాలో ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు పంపిణీ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఎండీయూ ద్వారా బియ్యం వచ్చినా కొన్ని చోట్ల 20 కేజీల బదులు 10 నుంచి 15 కేజీల చొప్పున ఇస్తున్నారు. ఇంటింటికి రేషన్ పంపిణీ పేరుతో అక్రమాలు విపరీతంగా పెరిగిపోయాయి. రేషన్ దళారులు, కార్డుదారుల నుంచి బియ్యం కొనేసి బాహటంగానే తరలిస్తున్నారు. పేదలకు ఇచ్చే బియ్యం ప్రభుత్వం ఒక కిలో బియ్యానికి రూ.42ను వెచ్చిస్తోంది. కార్డుదారుల నుంచి దళారులు కేజీ బియ్యాన్ని రూ.15లకు కొనుక్కొంటున్నారు.





● **రైసుమిల్లులకు తరలింపు:** జిల్లాలో అనేక రైస్‌మిల్లులు ఉన్నాయి. కొంత మంది పెద్దలు రైస్‌మిల్లులను లీజుకు తీసుకుంటున్నారు. రేషన్ బియ్యం పెద్ద ఎత్తున కొనుగోలు చేసి రైసుమిల్లులకు తరలిస్తున్నారు. మిల్లులో రీసైక్లింగ్ చేసి, గోతాలు మార్చి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతి నెలా డీలర్ల నుంచి కొంత మంది బియ్యం సేకరించి దళారులకు విక్రయిస్తున్నారు. మరికందరు బియ్యం డీలర్లు నేరుగా బియ్యంను కొనుగోలు చేసి వ్యాపారులకు చేరుస్తున్నారు. బియ్యం ప్యాకింగ్ చేసేందుకు మారుమూల ప్రాంతాల మిల్లులను ఎంపిక చేసుకుని అక్కడ రేషన్ బియ్యాన్ని ప్యాకింగ్ చేస్తున్నారు.

● **గుట్టు చప్పుడు కాకుండా:** తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న పేద, మధ్యతరగతి వర్గాల వారికి ప్రభుత్వం ప్రతి నెలా మనిషికి 5 కిలోల చొప్పున బియ్యాన్ని అందిస్తోంది. బియ్యం వ్యాపారులు నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు, బైకులు, సైకిళ్లపై తిరుగుతు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కొందరు దళారులు ఒక ప్రదేశంలో డంప్ చేసి రాత్రి వేళల్లో గుట్టుగా ఆటోలు, ట్రాలీల ద్వారా మిల్లులకు తరలిస్తున్నారు.

టీడీపీతోనే దివ్యాంగుల సంక్షేమం

చంద్రబాబు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

కోడుమూరు, జూలై 2: టీడీపీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతోందని టీడీపీ దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బి.సురేష్‌నాయుడు అన్నారు. స్థానిక పంచాయతీ బోర్డు కార్యాలయం నుంచి కోట్ల సర్కిల్ వరకు దివ్యాంగుల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కోట్ల సర్కిల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు ఉన్న రూ.3వేల పించన్‌ను రూ.6వేలకు పెంచుతానని హామీ నిచ్చారు. అలాగే పక్షవాతంతో మంచానికి పరిమితం అయిన వాళ్లకు రూ.5 వేల నుంచి రూ.15వేలకు పెంచుతానని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు పించన్‌ను పెంచి దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచు భాగ్యరత్న, టీడీపీ నాయకులు ఎల్లప్ప నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య పాల్గొన్నారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో



చంద్రబాబు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

కల్లూరులో 99.03 శాతం పింఛన్ల పంపిణీ

కల్లూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కల్లూరు మండలంలో 99.03 శాతం పూర్తి చేశామని ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కల్లూరు మండలంలో మొత్తం 8381 పింఛన్లు ఉండగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా 8300 పింఛన్లు పంపిణీ చేశామన్నారు. మిగిలిన 81 మందిలో 72 మంది మరణించగా, 9 మంది ఇంటి వద్ద అందుబాటులో లేరన్నారు. మండలంలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నలుగురు రోగులకు పింఛన్ పంపిణీ చేశామన్నారు. పింఛన్ల పంపిణీని సకాలంలో పూర్తి చేసిన సచివాలయ ఉద్యోగులు, డీడీఓలను ఎంపిడీఓ అభినందించారు.

'భస్మాసురుడు' చలనచిత్రం నటీనటుల ఎంపిక



నూతన నటీనటుల ఆడిషన్స్‌లో పాల్గొన్న భస్మాసురుడు చిత్ర నిర్మాత బోరెల్లి వెంకటరాముడు

కర్నూలు(కల్చరల్), జూలై 2: కర్నూలుకు చెందిన సామాజికవేత్త బోరెల్లి వెంకటరాముడు బోరెల్లి ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'భస్మాసురుడు' చిత్రంలో నటీనటుల ఎంపికను మంగళవారం నిర్వహించారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ఔత్సాహికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత బోరెల్లి వెంకటరాముడు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎంతో ప్రతిభగల కళాకారులు ఉన్నారని, అలాంటి వారిని ఎంపిక చేసుకొని ఈ చిత్రం తీయనున్నట్లు తెలిపారు. కథ, దర్శకత్వం బాధ్యతలు రవీంద్ర, సహాయ దర్శకుడిగా వంశీ తన చిత్రానికి పని చేస్తున్నట్లు వెంకటరాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చిన్న నరసింహులు, బండి నాగరాజు, అర్జున్, జయచంద్రలతోపాటు చిత్ర సాంకేతిక విభాగం వారు పాల్గొన్నారు.

సమాజ భాగస్వామ్యంతో డెంగీ నివారణ



మాట్లాడుతున్న చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్), జూలై 2: సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారించవచ్చునని మలేరియా శాఖ జిల్లా అసిస్టెంట్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని ముజఫర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఆశా డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూలై 1 నుంచి 31వ తేదీ వరకు డెంగీ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా ఆశా కార్యకర్తలు తమ పరిధి లోని గృహాలను సందర్శించి నీటి నిల్వలు లేకుండా పూర్తిగా తొలగించి దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. దోమల వలన వ్యాప్తి చెందే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. హెచ్ఈఈవో శ్రీనివా సులు మాట్లాడుతూ జూలై 1 నుంచి 31వ తేదీ వరకు జరిగే డయేరియా నివారణపై అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలం నీరు కలుషితం కావడం వల్ల ప్రజలకు వాం తులు, విరేచనాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆశాలు ఐదు సంవత్స రాలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోనూ ఓఆర్ఎస్ ప్యాకెట్ల వాడకంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా మలేరియా అధికారి నూకరాజు



కరపత్రాలను విడుదల చేస్తున్న వైద్యాధికారులు

కోడుమూరు, జూలై 2: సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. స్థానిక 2వ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మంగళవారం డయేరియా, డెంగ్యీ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ జర్వం, డయేరియాపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. జ్వరం, తలనొప్పి, కీళ్ల, కండరాల నొప్పి, కంటి వెనక భాగంలో నొప్పి, అలసట వంటివి డెంగీ లక్షణాలు. ఇలాంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రందించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మదన్‌శేఖర్ సిబ్బంది నరసప్ప, ఉమాబాయి, కమాల్ సాహెబ్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎస్పీడీసీఎల్ యాప్ ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపు

కల్లూరు, జూలై 2: విద్యుత్ వినియోగదారులు ఇకపై ఏపీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా కాని, వెబ్‌సైట్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించాలని కర్నూలు డివిజన్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ మల్లికార్జున, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆర్‌బీఐ ఆదేశాల ప్రకారం యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లైన ఫోన్‌పే. పేటిఎం, గూగుల్‌పే, అమెజాన్ పే బ్యాంకుల ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపును నిలిపేస్తున్నామని సూచించారు. ఎలాంటి అపరద రుసుం లేకుండా కరెంట్ బిల్‌పై ఉన్న యజమాని ఫోన్ నెంబరు సరిచేసుకుని ఆ నెంబరుతో రిజిస్టర్ కావలేనని అన్నారు. ప్రతి కరెంట్ బిల్‌పై యజమాని మొబైల్‌ఫోన్, ఆధార్ నెంబర్‌లను సరిచేసుకోవాలని తప్పులేమైనా ఉంటే రైల్వేస్టేషన్ దారిలోని కర్నూలు డివిజన్ కార్యాలయంలో ఒక అర్జీ ఇవ్వాలన్నారు. ఆధార్‌ను మార్చుటానికి జిరాక్స్ కాపి జతపరచాలని ఆయన కోరారు. విద్యుత్ వినియోగదారులు విషయం గమనించి సకాలంలో బిల్లులు చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పారిశుధ్య కార్మికులను పెంచాలి: డీవైఎఫ్ఐ



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్

కర్నూలు(న్యూసిటీ), జూలై 2: నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులను పెంచాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగిన న్యూసిటీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరం రోజురోజుకు విస్తరించడంతోపాటు జనాభా పెరుగుతుందన్నారు. వీటికి అనుగుణంగా కార్మికులు లేకపోవడంతో నగరంలోని చాలా ప్రాంతాలలో చెత్తా, చెదారం పేరుకుపోతుందన్నారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి హుస్సేన్, విజయ్, గౌతమ్, విక్రం, వీరేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కర్నూలు(స్పోర్ట్స్), జూలై 2: విజయవాడలో ఆగస్టు నెల మూడో వారంలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు అండర్-12 బాలుర విభాగంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన నిహాల్, అండర్-10 బాలికల విభాగంలో కియానలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్ శేఖాన్ తెలిపారు. విద్యార్థులు గత నెల 22 నుంచి 24వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో 8వ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందరంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

రేపు కర్నూలు జిల్లా బాలికల ఫుట్‌బాల్ సెలక్షన్లు

కర్నూలు(స్పోర్ట్స్), జూలై 2: స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో గురువారం ఉదయం 9 గంటలకు జిల్లా జూనియర్ ఫుట్‌బాల్ బాలికల సెలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎంపికలో పాల్గొనే బాలికల క్రీడాకారులు 2008, 2009, 2010లో జన్మించిన వారై ఉండాలి. ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలని ఫుట్ బాల్ జిల్లా సెక్రటరీ వై.శ్రీని వాసులు, నారాయణ, కోచ్ కె.బ్రహ్మకుమార్ తెలిపారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. వివరాలకు 9866211480, 9030900569 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు రాష్ట్ర జట్టు



రగ్బీ జట్టుతో అతిథులు

కర్నూలు(స్పోర్ట్స్), జూలై 2: మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ స్టేడియంలో ఈనెల 3, 4 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి సీనియర్ మహిళల రగ్బీ పోటీలకు రాష్ట్ర జట్టు పయనమైంది. మంగళవారం బీ.క్యాంపులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ సంఘం ప్రధాన కార్యదర్శి బి.రామాంజనేయులు క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఇటీవల బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఫలితంగా ఏపీ జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు.

గీతా ప్రచార ధామంలో సామూహిక గీతా పారాయణం



సామూహిక గీతా పారాయణం చేస్తున్న భక్తులు

కర్నూలు(కల్చరల్), జూలై 2: నగరంలోని సంకల్‌భాగ్‌లోని విద్యాప్రకాశానం దగిరి స్వామి గీతా ప్రచారధామంలో మంగళవారం సంఘం అధ్యక్షుడు డీవీ రమణ ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత పారాయణం చేశారు. ఈసందర్భంగా ధార్మిక ప్రవచకుడు కళ్లె వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ మానవునికి సుఃఖదుఖాలు సహజమని, దుఃకాలను అధిగమించే శక్తి కావాలంటే భగవద్గీతను ఆశ్రయించాలని అన్నారు. భగవద్గీత రెండవ అధ్యాయం సాంఖ్య యోగము గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యదర్శులు సింహాద్రి రమేష్, ఎస్.రమేష్, ఇల్లూరి రమణ, మహబు లేష్, జగదీష్, ఎస్.జగన్నాథగుప్త, విష్ణు సహస్రనామ పారాయణ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు మల్లు వెంకటరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు

ఓర్వకల్లు, జూలై 2: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసర్ ఎన్. నాగరాజు ఆదేశాల మేరకు సెబ్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో కర్నూలు సెబ్ పోలీసులు మంగళవారం ఓర్వకల్లు మండలంలో గుడుంబాయి తాండా పరిసర ప్రాంతాల్లో నాటుసారా స్థావరాలపై దాడులు చేసి 1800 లీటర్ల నాటుసారా బెల్లం ఊటను ధ్వంసం చేశారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ఓర్వకల్లు, జూలై 2: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లేశ్వరి మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరవుతారన్నారు. ఈకార్యక్రమం ఎంపీపీ తిప్పన అధ్యక్షతన జరుగుతుందన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటి పురోగతిపై సమీక్ష ఉంటుందని, ఆయా శాఖ అధికారులు, ప్రగతి నివేదికలతో హాజరు కావాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గూడూరు, జూలై 2: 132/33 కేవీ ట్రాన్స్‌కో గూడూరు సబ్ స్టేషన్ పరిధిలో కొత్త విద్యుత్ లైన్ల పనులు జరుగుతున్నందున బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని గూడూరు సబ్ డివిజన్ ఆపరేషన్ డిప్యూటీ ఈఈ జేసన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల పరిధిలోని అన్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చెప్పారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

సి.బెళగల్, జూలై 2: మండలంలోని ఇనగండ్ల, తిమ్మనదొడ్డి, బ్యాథోళి, ఈర్లదిన్నె, కొండాపురం గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. గ్రామాల్లోని రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల మధ్య మురుగు నీరు నిలుస్తోంది.



ఇనగండ్లలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

4న సంపూర్ణ అభియాన్

హొళగుంద, జూలై 2: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 4న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో ఆజాద్, ఏబీపీ (అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం) అధికారి రవిశంకర్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోడల్ ఆఫీసర్స్, నీతి అయోగ్ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీతి అయోగ్‌లో భాగంగా మండలంలోని 10 ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రోగాం ద్వారా విద్యుత్ శాఖ, అగ్రికల్చర్, హౌసింగ్, ఉపాధి హామీ, ఐకేపీ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, వెటర్నరీ, ఐసీడీఎస్ వంటి పది శాఖలకు చెందిన అధికారులు పాల్గొంటారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పింఛన్ పంపిణీలో వివాదం

● టీడీపీ నాయకుడిపై దాడి
● కేసు నమోదు

హొళగుంద, జూలై 2: హెబ్బటం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో సోమవారం వివాదం చోటుచేసుకుంది. టీడీపీ నాయకులు పింఛన్‌లు పంపిణీ చేస్తుండగా ఆదే గ్రామానికి చెందిన అసమ్మతి నేత విష్ణువర్ధన్ రెడ్డితో పాటు, వైసీపీకి చెందిన నవరప్ప, మల్లికార్జున పింఛన్లు పంపిణీ చేసేందుకు వెళ్లారు. టీడీపీ నాయకులు బోయ ఈరన్న, కురువ అయ్యాలప్ప, మాల వన్నూరప్ప వారిని నిలువరించగా వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమనిగించారు. అయితే, మంగళవారం ఉదయం హెబ్బటం బస్టాండ్ వద్ద నిలుచున్న ఈరన్న పై విష్ణువర్ధన్ రెడ్డి, సవారప్ప, మల్లికార్జున దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈరన్న పరిస్థితి విషమంగా మారిందని, ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారని, ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పెద్దయ్యనాయుడు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

ఆదోని (అగ్రికల్చర్), జూలై 2: ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో



ఉపాధ్యాయుడు రామయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

గౌరవప్రదమైనదని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. మంగళవారం నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామయ్య పదవి విరమణ సభ ప్రధానోపాధ్యాయుడు అలీమ్ సిద్దిఖీ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హాజరై మాట్లాడారు. 33 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా ఎంతోమందిని ఉన్నతంగా తీర్చిదిద్ది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకొని పదవీ విరమణ పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు, హెచ్ఎం మల్లికార్జున, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రసాద్, లోక్యానాయక్, సురేష్, అనిల్, కళ్యాణ్‌రావు, ప్రసాద్, నిరంజన్, రమేష్ నాయుడు, నాగరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీచర్ రాంభూపాల్‌కు ఘనంగా వీడ్కోలు

మద్దికెర, జూలై 2: ఉత్తమ ఉపాధ్యాయుడిగా సేవలందించి అందరి మన్ననలు పొందిన ఉపాధ్యాయుడు రాంభూపాల్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం హంపా గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు ఎంఎస్ రాంభూపాల్ పదవీ విరమణ సందర్భంగా సహ ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంగస్వామి, గోపాల్, ఎస్టీయూ నాయకులు డి.ఆంజనేయులు, ఎ.సీనప్ప రాంభూపాల్ సేవలను గుర్తుచేశారు. ఉపాధ్యాయులు మనోహర్‌రావు పాల్గొన్నారు.

వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

ఆదోని రూరల్, జూలై 2 : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు వలంటీర్లను మరిపించి నూటికి నూరు శాతం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. ఆదోని మండల పరిధిలోని 35 సచివాలయాల పరిధిలో 11వేల 809మందికి పింఛన్లు మంజూరు కాగా, 102మంది మృతి చెందారు. మొదటి రోజు 92శాతం, రెండవ రోజు మంగళవారం వందశాతం (11వేల 675) సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ శేఖర్ తెలిపారు. అనారోగ్య కారణాల వలన కర్నూలు, ఆదోని తదితర ప్రాంతాల్లో చికిత్స పొందుతున్నవారికిఆసుపత్రికెళ్లి పంపిణీ చేశారని ఎంపీడీఓ తెలిపారు.

బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

వెల్దుర్తి, జూలై, 2 : వెల్దుర్తి పట్టణానికి చెందిన ఎరుకలి మహేష్ సౌత్‌జోన్ బాక్సింగ్ పోటీల్లో యూత్ కేటగిరి విభాగంలో వెండి పతకం సాధించాడు. ఈ పోటీలు జూన్ 27 నుంచి 30వ తేది వరకు చెన్నైలో నిర్వహించారు. గతంలో స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి, గోవాలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించారు.

సైబర్ వల..చిక్కితే విల విల



సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. అమాయకుల బలహీనతను, అత్యాశను ఆసరా చేసుకొని సొమ్ముచేసుకుంటున్నారు. అందినకాడికి దండుకుంటున్నారు. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కారో అంతే. విలవిల లాడాల్సిందే తస్మాత్ జాగ్రత్త

ఎమ్మిగనూరు టౌన్, జూలై 2 : ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయి. ఖాతాదారుల, సెల్‌ఫోన్ వినియోగదారుల అమాయకత్వం మూలంగా సైబర్ నేరగాళ్ల అగడాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. చిన్న పాటి మెసేజులు, వెబ్‌సైటు లింకులు పంపి బ్యాంకు ఖాతాదారుల ఖాతాలో ఉన్న సొమ్మును కొల్లగొడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఈ మధ్య కాలంలో వినియోగదారులు కొంత మంది సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి విలవిలలాడారు.

◀ ఎన్ టీఆర్ కాలనీకి చెందిన నూరుల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారు. అతడు రెండు ఆర్‌బీఎల్ క్రెడిట్ కార్డులు తీసుకున్నాడు. గమనించిన సైబర్ దొంగలు కార్డులను యాక్టివేట్ చేస్తామని, మొబైల్ కి వచ్చిన ఓటీపీలు చెప్పాలని నమ్మబలికారు. దాంతో నూరుల్లా తన మొబైల్‌కు వచ్చిన ఓటీపీలు చెప్పడంతో అతని క్రెడిట్ కార్డు నుంచి 17వ తేదీ నుంచీ 20వ తేదీ వరకు రూ1,85,000 తన ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు లూటీ చేశారు.

◀ మునెప్పనగర్‌కి చెందిన ఉపాధ్యాయురాలు సుజనకుమారి తన వాట్సప్‌కు ఏపీకే ఫైల్ మెసేజ్ రావడంతో దానిని ఓపెన్ చేశారు. యాక్సెస్ అడగగా దాన్ని వెంటనే క్లోజ్ చేసినా సైబర్ నేరగాళ్లు అప్పటికే ఆమె మొబైల్‌ని హ్యాక్ చేసి ఆమె బ్యాంక్ అకౌంట్ నుంచి ఫ్లిప్‌కార్టులో రూ 58,800 కార్డు కొన్నారు.

◀ ఎమ్మిగనూరు మండలంలోని కోటేకల్లుకు చెందిన షేక్ ఇబ్రహీం బీసీ పాయింట్ నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని బ్యాంకు కు వచ్చిన సమయంలో అతని మొబైల్‌ను హ్యాక్ చేసి ఈ-బ్యాంకింగ్ ద్వారా తన ఖాతాలోని డబ్బుని సైబర్ నేరగాళ్ల రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకున్నారు.

◀ శిల్పా ఎస్టేట్‌లో నివాసం ఉండే ఈరన్న అనే వ్యక్తికి ఝార్ఖండ్ నుంచి ఫోన్ చేసి తెలుగులో తాను ఎస్బీఐ మేనేజర్ మాట్లాడుతున్నానని, మీ క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, అప్డేట్ చేయాలని చెప్పాడు. తాము అడిగిన సమాచారం చెప్పాలని అడగడంతో అనుమానం వచ్చిన ఈరన్న తాను బ్యాంకుకు వచ్చి మాట్లాడతానని సమాధానం చెప్పడంతో సైబర్ నేరగాడు దుర్భాషలాడి ఫోన్ కట్ చేశాడు.

పైన పేర్కొన్న ఈ సమస్యలు పోలీసుల దృష్టికి వచ్చినవి మాత్రమే. ఇవేకాకుండా అవగాహన లోపంతో చాలా మంది సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినా పోలీసుల పోలీసుల దృష్టికి తీసుకెళ్లలేకపోతున్నారు. సైబర్ నేరాలపట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అభివృద్ధికి అధికారులు సహకరించాలి: ఎమ్మెల్యే బీవీ

నందవరం, జూలై 2: అభివృద్ధికి అధికారులందరూ సహకరించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఆయా శాఖలో జరుగుతున్న పనులు గురించి, పెండింగ్ పనులు గురించి ఆరా తీశారు. మండల కేంద్రంలో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే బీవీ దృష్టికి తెచ్చారు. నీటి సమస్య రాకుండా చేయాలంటే ఏమి చేయాలని అధికారులను, నాయకులను అడిగి సమస్య రాకుండా చేపట్టాల్సిన ప్రణాళిక గురించి చర్చించారు. ఇంటింటికీ కొళాయి వేసేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలో మురుగు నీరు, చెత్త చెదారం లేకుండా మూడు రోజుల్లోపు చూడాలని లేదంటే అధికారులకు దండన తప్పదని హెచ్చరించారు. ఇంటి పట్టాల గురించి చర్చించారు. పూలచింత రహదారిలోని పట్టాలు తన తండ్రి బీవీ మోహన్‌రెడ్డి ఇచ్చినవని, వాటిని మళ్లీ పేదలకు పంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు సక్రమంగా పని చేయకపోతే మార్చాల్సి ఉంటుందన్నారు. కార్మికులు తక్కువగా ఉన్నారని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే భర్తీ చేసేలా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ఓబులేసు, ఎంపీడీవో ప్రసాద్, ఆయా శాఖల అధికారులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు, పుష్పావతి, ఈరన్నగౌడు, గురురాజారావు, నాగరాజుగౌడు, నారాయణరెడ్డి, ధర్మాపురం గోపాల్, భార్గవ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీవీ కూతురు జన్మదిన వేడుకలు

గోనెగండ్ల, జూలై 2: ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కూతురు బైరెడ్డి యాభాషణరెడ్డి మొదటి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం గోనెగండ్ల, ఎమ్మిగనూరు పట్టణాలలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గోనెగండ్లలో టీడీపీ నాయకులు కేట్ కట్ చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణంలో బుడిగే నాగరాజు ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు.

పింఛన్ల పెంపు హర్షణీయం

● దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్

తుగ్గలి, జూలై 2: టీడీపీ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఒకేసారి నెలకు రూ.6వేలు పింఛన్ ఇవ్వడం సంతోషంగా ఉందని దివ్యాంగుల వెన్నెల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ అన్నారు. మంగళవారం సూర్యతాండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని, టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రూ.6వేలు పింఛన్ అందించి ఎంతో ధైర్యాన్ని నింపారని కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

● కూటమి చాలా బలమైనది
● ఎమ్మెల్యే పార్థసారథి, మీనాక్షినాయుడు, మల్లప్ప

ఆదోని, జూలై 2: నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి వదిలిపెట్టకుండా అన్ని హామీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప అన్నారు. మంగళవారం స్థానిక బీజేపీ నాయకులు విట్టా రమేష్ స్వగృహంలో కూటమి నాయకులు సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల సహకారంతో ఆదోనిలో బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ పార్థసారథిని గెలిపించారని, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉమ్మడిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతామన్నారు. కూటమి చాలా బలమైనదని, అదేంటో జూలై ఒకటో తేదీనే చేసి చూపించామని, ఒక్క రోజులోనే 93శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. అది కూడా పెంచిన మొత్తాన్ని ఒకేసారి అందించామని అన్నారు. సంక్షేమం చేతులతోనే చేసి చూపించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై కూటమి నాయకులు ఒకచోట చేరి చర్చించి



విలేకరులతో మాట్లాడుతున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జనసేన ఇన్‌చార్జి మల్లప్ప

ప్రజలకు ముందుగా ఏం చేయాలో అంతా కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. కూటమి నాయకులు ఒక్కొక్కరు ఒక్కో బాధ్యత ఉమ్మడిగా తీసుకుంటామని, అది కూడా ఏ రోజుకారోజు చర్చించి మంచి కాంబినేషన్‌తో పనులు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవేంద్రప్ప, గుడిసె కృష్ణమ్మ, రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు విట్టా రమేష్, అనిత, ప్రకాష్ జైన్ పాల్గొన్నారు.

తప్పుడు పనులకు పాల్పడితే తాటతీస్తా

● సమస్యలను నేరుగా నాకే చెప్పండి
● ప్రతి మండలంలో సమస్యలు రాసేందుకు పుస్తకం ఏర్పాటు
● పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈశ్యాంబాబు

పత్తికొండ, జూలై 2: ఎమ్మెల్యే తెలుసంటూ తప్పుడు పనులకు పాల్పడితే తాటతీస్తానని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమార్జన కోసం తాను ఎమ్మెల్యే కాలేదని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి సాగు, తాగునీరు అందించేందుకు సాధ్యాసాధ్యాలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతున్నామని, నివేదికలు తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన 68చెరువులకు నీరు నింపే కార్యక్రమ పెండింగ్ పనులపూర్తికి వైసీపీ ప్రభుత్వం రూ250 కోట్లనిధులు ఖర్చుచేసిందని, అయితే ఒక్కచెరువు కూడా నీరునింపలేకపోయిందని గుర్తుచేశారు. ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడితే అన్ని చెరువులకు నీరునింపాలంటే రూ200 కోట్ల నిధులు అవసరమవుతాయని చెబుతున్నారని, మరి వైసీపీ హయాంలో ఖర్చుచేసిన రూ. 250కోట్లతో ఏం పనులు చేశారో అర్థం కావడంలేదని విమర్శించారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తేవాలని, తాను అందుబాటులోలేని సమయంలో ప్రతిమండలంలో సమస్యల పరిష్కారం కోసం ఓ పుస్తకాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అందులో సమస్యను నమోదుచేస్తే తనదృష్టికి వస్తుందని పేర్కొన్నారు. పత్తికొండ ప్రాంతలో బీసీ విద్యార్థులకు హాస్టల్ సదుపాయంలో ఏర్పడుతున్న ఇబ్బందులపై విలేకరులు ప్రశ్నించగా విద్యార్థుల అవసరానికి తగ్గట్లు త్వరలో కొత్త వసతి గృహాలను ఏర్పాటు చేస్తామని సమాధానం ఇచ్చారు. సమావేశంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ప్రమోద్ కుమార్‌రెడ్డి, తిరుపాల్, పురుషోత్తం చౌదరి, కడవలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నహుల్తి మాజీ సర్పంచు 80 ఏళ్ల వృద్ధుడై హుల్తెన్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబును కలిసి అభినందనలు తెలిపారు. నడవలేని స్థితిలో తన కోసం వచ్చిన హుల్తెన్న వద్దకే కేఈ వెళ్లి ఆయన పక్కన కూర్చొని ఆరోగ్యం, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

లెక్కసరి చేశారు...

● విచారణ చేపట్టిన ఎంఈవో
● అదనంగా 300 గుడ్లు సరఫరా చేసిన కాంట్రాక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హొళగుంద, జూలై 2: స్థానిక ఎస్డబ్ల్యూ పాఠశాలకు నాణ్యమైన కోడిగుడ్లు సరఫరా చేయాల్సిన కాంట్రాక్టర్ కాసుల కోసం కక్కుర్తిపడి నాసిరకం గుడ్లను సరఫరా చేస్తుండడంపై ఆంధ్రజ్యోతిలో గత నెల 29న "చిన్నగుడ్డు- పెద్ద మోసం" అనే శీర్షిక కథనం ప్రచురితం అయిన విషయం తెలిసిందే. స్పందించిన ఎంఈవో-1 జగన్నాథం ఆ పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు రమణయ్యతో మాట్లాడి చిన్నగుడ్లు సరఫరా చేసింది నిజమని నిర్ధారించారు. దీంతో సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. చిన్న పరిమాణం, నాసిరకం గుడ్లను సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో కాంట్రాక్టర్ చిన్న గుడ్లు సరఫరా చేసినందుకుగాను అదనంగా మరో 300 గుడ్లను సరఫరా చేసినట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి తప్పిదం జరగకుండా చూస్తానని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు ఆంధ్రజ్యోతికి ధన్యవాదాలు తెలిపారు.

సందిగ్ధంలో పంచాయతీ వేలాలు

● వాయిదాపడ్డ బస్టాండ్ వేలం

ఆలూరు, జూలై 2: ఆలూరు గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ మార్కెట్లకు మంగళవారం సర్పంచు అరుణదేవి అధ్యక్షతన బహిరంగ వేలం పాటలను ఈవోఆర్డీ ప్రకాష్ నాయుడు నిర్వహించారు. ప్రతి ఏటా వేలం పాటలు నిర్వహించి ఏడాదిపాటు కాలపరిమితి నిర్ణయించేవారు. ఈ సారి మాత్రం తొమ్మిది నెలలు మాత్రమే కాల పరిమితి విధించడంతో వేలం పాటలో పాల్గొనేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపలేదు. దీంతో దినసరి కూరగాయల మార్కెట్‌ను రూ.2.63 లక్షలకు లక్ష్మి, అలాగే సంతమార్కెట్‌ను రూ.2.11 లక్షలకు నాగరాజు, దక్కించుకున్నారు. బస్టాండ్‌కు సర్కార్ వారి పాట రూ.3.50 లక్షలు నిర్ణయించగా ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. జిల్లా పంచాయతీ అధికారి అనుమతితో మరోసారి వేలం పాట నిర్వహిస్తామని, అలాగే గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరే విధంగా చూస్తామని ఈవోఆర్డీ ప్రకాష్ నాయుడు తెలిపారు.

4న విద్యా సంస్థల బంద్

ఆదోని (అగ్రికల్చర్), జూలై 2: నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ 4న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘ నాయకులు శ్రీనివాసులు, దస్తగిరి, ఆఖండ, సోమశేఖర్, తిరుమలేష్, రమేష్ కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ, పీడీఎస్‌వో, డీఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాతీయ స్థాయి పరీక్ష నిర్వహణలో విఫలమైందని, వైద్య విద్య చదవాలని నీట్ పరీక్ష రాస్తే ప్రశ్నాపత్రం లీకేజీ చేసి వారి జీవితాలతో ఆడుకున్నారని పేర్కొన్నారు. ఎన్‌టీఏ ఏజెన్సీపై చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. బందును విద్యాసంస్థల అధినేతలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

అంకిత భావంతో పని చేశారు: జడ్పీ సీఈఓ

హాలహర్వి, జూలై 2: హాలహర్వి ఎంపీడీవో ఆంథోనీ అంకిత భావంతో పని చేశారని జెడ్పీసీఈవో నాసరరెడ్డి అన్నారు. మంగళశారం ఎంపీడీవో ఆంథోని పదవీ విరమణ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. ఉద్యోగులుగా ప్రజాశ్రేయస్సు కోసం ఎన్నో సేవలు చేశారని, నేటితో కుటుంబానికే అంకితం కావాలని కోరారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో ప్రకాష్ నాయుడు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దుకాణాలు విక్రయిస్తే చర్యలు

ఆలూరు, జూలై 2: ప్రభుత్వ పరిధిలో ఉన్న ఇండోర్ స్టేడియంలో 5వ నంబర్ దుకాణంను జనార్దన్ శెట్టి అనే వ్యాపారి ఇతరులకు పెద్ద మొత్తంలో విక్రయించినట్లు ఫిర్యాదులు రావడంతో మంగళవారం విచారణ చేపట్టారు. ఇండోర్ స్టేడియం ఇన్‌చార్జీ ధనుంజయ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఓబులేష్ స్టేషన్‌కు పిలిపించి హెచ్చరించారు. టెండర్లలో ఎవరికైతే షాపు మంజూరు అయిందో వారే ఉండాలని, ఇతరులకు విక్రయించే అధికారం లేదని పేర్కొన్నారు. ఇతరులకు షాపు లీజ్‌కు గాని, విక్రయాలు గాని చేపట్టనని వ్యాపారి ఎర్రగుడి జనార్దన్ శెట్టితో రాత పూర్వకంగా రాయించారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఆదోని రూరల్, జూలై 2 : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 104ను నేరుగా ప్రభుత్వమే నిర్వహించేలా చూడాలని 104 ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-220 నాయకులు నాగేష్, మోహన్ రాజులు ప్రభుత్వాన్ని కోరారు. 104 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగులు ఆదోని కూటమి ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు అబ్దుల్ నబీ, రాజు, వెంకటేష్, మధు, జీవన్ పాల్గొన్నారు.

చట్టాల్లో మార్పులు.. జీరో ఎఫ్ఐఆర్

మద్దికెర, జూలై 2: చట్టాల్లో మార్పులు, చేర్పులు జరిగాయని, జీరో ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసుకోవచ్చని ఎస్ఐ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లో కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా మారిన సెక్షన్ల చట్టాల పుస్తకాలను పంపిణీ చేశారు. క్రిమినల్ కేసుల్లో మొదటి విచారణ జరిపి 60 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేస్తారన్నారు. క్రిమినల్ కేసులు విచారణ పూర్తయి 40 రోజుల్లో తీర్పు వచ్చేలా మార్పులు జరిగాయని పేర్కొన్నారు. కొత్త చట్టాల్లో రాజద్రోహం అనే పదం తొలగించారని పేర్కొన్నారు.

సంక్షిప్తం

99 శాతం పింఛన్ పంపిణీ పూర్తి

గోనెగండ్ల/మద్దికెర జూలై 2: మండల కేంద్రం గోనెగండ్లతోపాటు పలు గ్రామాల్లో రెండు రోజుల్లో 99 శాతం పింఛన్‌ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో కార్యాలయం అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 9202 మంది లబ్ధిదారులు ఉన్నారని, 70 మంది మృతి చెందగా, మరో 21 మంది గ్రామాల్లో లేక వలసలు వెళ్లారని వారికి పింఛన్లు పంపిణీ చేయలేదని పేర్కొన్నారు.

మద్దికెర : మండలంలో మొత్తం 4,824 పింఛన్లకు గానూ రూ.3.27 లక్షలు వచ్చాయని, మండల వ్యాప్తంగా 98 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఎడవలి, బొమ్మనపల్లి, బురుజుల, హంపా గ్రామాల్లో టీడీపీ జిల్లా కార్యదర్శి గూడూరు ధనుంజయుడు సర్పంచులు నంది కల్పన, బొమ్మనపల్లి తదితరులు పింఛన్లను పంపిణీ చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్పీల వినతి

ఆదోని టౌన్, జూలై 2: మునిసిపాలిటీకు చెందిన మెప్మాలో ఆర్‌పీలుగా పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిను కోరారు. 17 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నా తమకు వేతనాలు కూడా సక్రమంగా అందడం లేదని వాపోయారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజ్ గౌడ్, మీడియా ఇన్‌చార్జి ఉపేంద్ర కుమార్ ఉన్నారు.

● **అక్రమ కట్టడాలను అరికట్టాలి** : పట్టణంలోని జరుగుతున్న అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలను ఆదేశించారు. మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సాతనూరు వక్ఫ్‌బోర్డు భూమి కౌలుకు వేలం

కోసిగి, జూలై 2: సాతనూరు గ్రామంలో వక్ఫ్‌బోర్డు ఆధీనంలోని సర్వే.నెం.212, 150లో 11 నెలలు పంటను సాగు చేసుకునేందుకు కౌలుకు మంగళవారం వేలం పాటలు నిర్వహించినట్లు ఆ గ్రామానికి చెందిన ముస్లీం నాయకులు నవాజ్, నజీర్‌లు తెలిపారు. జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో వేలాల్లో పాల్గొని రూ.10వేలు చెల్లించి 60 మంది సాతనూరు గ్రామస్థులు వేలంలో పాల్గొన్నారు. ఎస్కే నవాజ్ సర్వే.నెం.150లో 26 ఎకరాలు, ఎం.నజీర్ 212 సర్వే.నెం.లో 43.77 ఎకరాల వేలం కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు.

విలేకరులకు పట్టాలు ఇస్తాం: ఎమ్మెల్యే బీవీ

నందవరం, జూలై 2 : విలేకరులందరికీ నివాస స్థల పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు తిరస్కరించారని, దీంతో విలేకరులు చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. వెంటనే తహసీల్దార్‌తో మాట్లాడి విలేకరులకు పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విలేకరులు ఎమ్మెల్యే బీవీని సత్కరించారు. కార్యక్రమంలో కాశీం, సోమన్న, బజారి, శివరాం, విశ్వనాథ్, గోవిందు, బీమశేఖర్, కుమార్, రాజు, పాత్ర పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమతంగా ఉండాలి

దేవనకొండ, జూలై 2 : సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆశాడే సందర్భంగా ఆశా (అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్టు) కార్యకర్తలు, ఏఎన్ఎం లతో సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో మలేరియా, డెంగీ కేసుల నమోదు కలవరపెడుతోందన్నారు. ప్రజలకు మెలకువలు సూచించి జాగ్రత్తలు పాటించేలా చుడాలని సూచించారు. వైద్యాదికారులు విజయ్‌కుమార్, కళ్యాణ్, అధికారి సాయిబాబా ఉన్నారు.

108, 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రాలయం, జూలై 2: నిత్యం గ్రామ ప్రజలకు 104 ద్వారా చికిత్సలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రాలయం టీడీపీ నాయకులు ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మాధవరం తన నివాసంలో 104 ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాఘవేంద్రరెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. 104 ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా సేవలందించే విధంగా కృషి చేయాలని కోరారు.

కష్టపడ్డ వారిని అధిష్ఠానం గుర్తిస్తుంది

కోసిగి, జూలై 2: కోసిగి మండలంలో టీడీపీలో ఎవరు ఎంతమేర కష్టపడ్డారో అధిష్ఠానమే గుర్తిస్తుందని టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, తోవి రామక్రిష్ణ, నర్సారెడ్డి, జ్ఞానేష్ అన్నారు. మంగళవారం కోసిగిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఓటు వేయకుండా వైసీపీకి ఓటు వేసి టీడీపీ అధికారంలోకి వచ్చాక.. మా ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం టీడీపీ వర్గీయులని చెప్పుకుంటున్న కొందరు నాయకులకు ఇది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు రాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.